# ఆదికాండము 47వ అధ్యాయము

## యోసేపు సహోదరుల సమక్షమందు యాకోబు ఫరోను దీవించుట

యోసేపు వెళ్లి ఫరోను చూచి–నా తండ్రియు నా సహోదరులును వారి గొఱ్ఱెల మందలతోను వారి పశువులతోను వారికి కలిగిన
దంతటితోను కనాను దేశము నుండి వచ్చి గోషెనులో నున్నారని తెలియజేసి 2 తన సహోదరులందరిలో అయిదుగురిని వెంటబెట్టుకొని
పోయి వారిని ఫరో సమక్షమందు ఉంచెను. 3ఫరో అతని సహోదరులను చూచి–మీ వృత్తి యేమిటని అడిగినప్పుడు వారు– నీ
దాసులమైన మేమును మా పూర్వీకులును గొఱ్ఱెల కాపరులమని ఫరోతో చెప్పిరి. 4 మరియు వారు–కనాను దేశమందు కరవుభారముగా
ఉన్నందున నీ దాసులకుకలిగియున్న మందలకు మేతలేదు గనుక ఈ దేశములో కొంతకాలముండుటకు వచ్చితిమి. కాబట్టి గోషెను
దేశములో నీ దాసులు నివసింప సెలవిమ్మని ఫరోతో అనగా 5 ఫరో యోసేపును చూచి– నీ తండ్రియు నీ సహోదరులును నీయొద్దకు
వచ్చియున్నారు. 6 ఐగుప్తు దేశము నీయెదుట ఉన్నది, ఈ దేశములోని మంచి ప్రదేశమందు నీ తండ్రిని నీ సహోదరులను నివసింప
చేయుము, గోషెను దేశములో వారు నివసింపవచ్చును, వారిలో ఎవరైన ప్రజ్ఞ గలవారని నీకు తోచిన యెడల నా మందలమీద వారిని
అధిపతులగా నియమించుమని చెప్పెను. 7మరియు యోసేపు తన తండ్రియైన యాకోబును లోపలికి తీసికొని వచ్చి ఫరో సమక్షమందు
అతని నుంచగా యాకోబు ఫరోను దీవించెను. 8 ఫరో–నీవు జీవించిన సంవత్సరములెన్ని అని యాకోబు నడిగినందుకు9 యాకోబు–
నేను యాత్రచేసిన సంవత్సరములు నూట ముప్పది, నేను జీవించిన సంవత్సరములు కొంచెముగాను దుఃఖసహితమైనవిగా ఉన్నవి. అవి
నా పితరులు యాత్రచేసిన దినములలో వారు జీవించిన సంవత్సరములన్ని కాలేదని ఫరోతో చెప్పి 10 ఫరోను దీవించి ఫరో యెదుట
నుండి వెళ్లిపోయెను. 11 ఫరో ఆజ్ఞాపించినట్లు యోసేపు తన తండ్రిని తన సహోదరులను ఐగుప్తు దేవములో నివసింపచేసి, ఆ దేశములో
రామెసేసను మంచి ప్రదేశములో వారికి స్వాస్థ్యము నిచ్చెను. 12 మరియు యోసేపు తన తండ్రిని తన సహోదరులను తన తండ్రి
కుటుంబపువారినందరిని వారివారి పిల్లల లెక్కచొప్పున వారికి ఆహారమిచ్చి సంరక్షించెను.

**Chapter 47 :*Joseph presents his brethren to Pharaoh.- Jacob blesses Pharaoh.*** 47:1 Then
Joseph came and told Pharaoh, and said, My father and my brethren, and their flocks, and their herds, and all that they have, are
come out of the land of Canaan; and, behold, they *are* in the land of Goshen. 47:2 And he took some of his brethren, *even* five
men, and presented them unto Pharaoh. 47:3 And Pharaoh said unto his brethren, What *is* your occupation? And they said unto
Pharaoh, Thy servants *are* shepherds, both we, *and* also our fathers. 47:4 They said moreover unto Pharaoh, For to sojourn in the
land are we come; for thy servants have no pasture for their flocks; for the famine *is* sore in the land of Canaan: now therefore,
we pray thee, let thy servants dwell in the land of Goshen. 47:5 And Pharaoh spake unto Joseph, saying, Thy father and thy
brethren are come unto thee: 47:6 The land of Egypt *is* before thee; in the best of the land make thy father and brethren to dwell;
in the land of Goshen let them dwell: and if thou knowest *any* men of activity among them, then make them rulers over my cattle.
47:7 And Joseph brought in Jacob his father, and set him before Pharaoh: and Jacob blessed Pharaoh. 47:8 And Pharaoh said unto
Jacob, How old *art* thou? 47:9 And Jacob said unto Pharaoh, The days of the years of my pilgrimage *are* an hundred and thirty
years: few and evil have the days of the years of my life been, and have not attained unto the days of the years of the life of my
fathers in the days of their pilgrimage. 47:10 And Jacob blessed Pharaoh, and went out from before Pharaoh. 47:11 And Joseph
placed his father and his brethren, and gave them a possession in the land of Egypt, in the best of the land, in the land of
Rameses, as Pharaoh had commanded. 47:12 And Joseph nourished his father, and his brethren, and all his father's household,
with bread, according to *their* families.

## కరవు సమయములో ఐగుప్తీయులతో యోసేపు

13 కరవు మిక్కిలి భారమైనందున ఆ దేశమందంతటను ఆహారము లేకపోయెను. కరవువలన ఐగుప్తు దేశమును కనానుదేశమును
క్షీణించెను14వచ్చినవారికి ధాన్యమమ్ముట వలన ఐగుప్తు దేశములోను కనానుదేశములోను దొరికిన ద్రవ్యమంత యోసేపు సమకూర్చెను.
ఆ ద్రవ్యమంతటిని యోసేపు ఫరో నగరులోనికి తెప్పించెను. 15 ఐగుప్తు దేశమందును కనాను దేశమందును ద్రవ్యము వ్యయమైన
తరువాత ఐగుప్తీయు లందరు యోసేపు నొద్దకు వచ్చి– మాకు ఆహారము ఇప్పించుము,నీ సముఖమందు మేమేల చావవలెను? ద్రవ్యము
వ్యయమైనది గదా అనిరి. 16 అందుకు యోసేపు–మీ పశువులను ఇయ్యుడి; ద్రవ్యము వ్యయమైపోయిన యెడల మీ పశువులకు
ప్రతిగా నేను మీకు ధాన్యమిచ్చెదనని చెప్పెను, కాబట్టి వారు తమ పశువులను యోసేపు నొద్దకు తీసికొనివచ్చిరి. యోసేపు గుఱ్ఱములను
గొఱ్ఱెల మందలను పశువుల మందలను గాడిదలను తీసికొని వారికి ఆహారమిచ్చెను. 17ఆ సంవత్సరమందు వారి మందలన్నిటికి
ప్రతిగా అతడు వారికి ఆహారమిచ్చి సంరక్షించెను. 18 ఆ సంవత్సరము గతించిన తరువాత రెండవ సంవత్సరమున వారు అతని
యొద్దకు వచ్చి– ఇది మాయేలినవారికి మరుగుచేయము; ద్రవ్యము వ్యయమైపోయెను, పశువుల మందలును ఏలినవారి వశమాయెను,
ఇప్పుడు ఈ దేహములును మా పొలములును తప్ప మరి ఏమియు ఏలినవారి సముఖమున మిగిలియుండలేదు. 19 నీ కన్నుల యెదుట

మా పొలములును మేమును నశింపనేల?    ఆహారమిచ్చి  మమ్మును మా పొలములను కొనుము;  మా పొలములతో మేము ఫరోకు
దాసులమగుదుము; మేము చావక్రబదుకునట్లును పొలములు పాడైపోకుండునట్లును  మాకు విత్తనము లిమ్మని అడిగిరి.    20అట్లు
యోసేపు ఐగుప్తు  భూములన్నిటిని ఫరోకొరకు కొనెను. కరవు వారికి భారమైనందున ఐగుప్తీయులందరు తమ తమ పొలములను అమ్మి
వేసిరి గనుక భూమి ఫరోది ఆయెను. 21అతడు  ఐగుప్తు పొలిమేరలయొక్క యీ చివర నుండి ఆ చివరవరకును జనులను ఊళ్లలోనికి
రప్పించెను. 22యాజకుల భూమి మాత్రమే అతడు కొనలేదు, యాజకులకు ఫరో బత్తెములునియమించెను. ఫరో ఇచ్చిన బత్తెములవలన
వారికి భోజనము జరిగెను గనుక వారు తమ భూములను అమ్మలేదు.   23  యోసేపు-ఇదిగో నేడు మిమ్మును మీ భూములను ఫరో
కొరకు కొనియున్నాను. ఇదిగో మీకు విత్తనములు; పొలములలో విత్తుడి. 24 పంటలో అయిదవ భాగము మీరు ఫరోకు ఇయ్యవలెను.
నాలుగు భాగములు పొలములలో విత్తుటకును మీకును    మీ కుటుంబపువారికిని ఆహారమునకును మీ పిల్లలకు ఆహారమునకును
మీవై యుండునని ప్రజలతో చెప్పగా25   వారు-నీవు మమ్ము బ్రదికించితివి,  ఏలినవారి కటాక్షము మా మీదనుండనిమ్ము;   ఫరోకు
దాసులమగుదుమని చెప్పిరి.26అప్పుడు అయిదవ భాగముఫరోదని నేటివరకు యోసేపు ఐగుప్తు భూములనుగూర్చి కట్టడ నియమించెను,
యాజకుల భూములు మాత్రమే వినాయింపబడెను. అవి ఫరోవికావు

***Joseph's dealings with the Egyptians during the famine.*** 47:13 And *there was* no bread in all the land; for the famine *was* very sore, so that the land of Egypt and *all* the land of Canaan fainted by reason of the famine. 47:14 And Joseph gathered up all the money that was found in the land of Egypt, and in the land of Canaan, for the corn which they bought: and Joseph brought the money into Pharaoh's house. 47:15 And when money failed in the land of Egypt, and in the land of Canaan, all the Egyptians came unto Joseph, and said, Give us bread: for why should we die in thy presence? for the money faileth. 47:16 And Joseph said, Give your cattle; and I will give you for your cattle, if money fail. 47:17 And they brought their cattle unto Joseph: and Joseph gave them bread *in exchange* for horses, and for the flocks, and for the cattle of the herds, and for the asses: and he fed them with bread for all their cattle for that year. 47:18 When that year was ended, they came unto him the second year, and said unto him, We will not hide *it* from my lord, how that our money is spent; my lord also hath our herds of cattle; there is not ought left in the sight of my lord, but our bodies, and our lands: 47:19 Wherefore shall we die before thine eyes, both we and our land? buy us and our land for bread, and we and our land will be servants unto Pharaoh: and give *us* seed, that we may live, and not die, that the land be not desolate. 47:20 And Joseph bought all the land of Egypt for Pharaoh; for the Egyptians sold every man his field, because the famine prevailed over them: so the land became Pharaoh's. 47:21 And as for the people, he removed them to cities from *one* end of the borders of Egypt even to the *other* end thereof. 47:22 Only the land of the priests bought he not; for the priests had a portion *assigned them* of Pharaoh, and did eat their portion which Pharaoh gave them: wherefore they sold not their lands. 47:23 Then Joseph said unto the people, Behold, I have bought you this day and your land for Pharaoh: lo, *here is* seed for you, and ye shall sow the land. 47:24 And it shall come to pass in the increase, that ye shall give the fifth *part* unto Pharaoh, and four parts shall be your own, for seed of the field, and for your food, and for them of your households, and for food for your little ones. 47:25 And they said, Thou hast saved our lives: let us find grace in the sight of my lord, and we will be Pharaoh's servants. 47:26 And Joseph made it a law over the land of Egypt unto this day, *that* Pharaoh should have the fifth *part;* except the land of the priests only, *which* became not Pharaoh's.

## మక్పేలా పొలములో సమాధి చేయమని కోరిన  యాకోబు

27 . ఇశ్రాయేలీయులు ఐగుప్తుదేశమందలి గోషెను ప్రదేశములో నివసించిరి.  అందులోవారు ఆస్తి సంపాదించుకొని
సంతానాభివృద్ధి పొంది మిగుల విస్తరించిరి.28యాకోబు ఐగుప్తుదేశములో పదియేడు సంవత్సరములు  బ్రదికెను. యాకోబు దినములు,
అనగా అతడు జీవించిన సంవత్సరములు నూట నలుబదియేడు.  29 ఇశ్రాయేలు  చావవలసిన దినములు సమీపించినప్పుడు అతడు
తన కుమారుడైన యోసేపును పిలిపించి-నా యెడల నీకు కటాక్షమున్న  యెడల దయచేసి నీ చెయ్యి నా తొడక్రింద ఉంచి నా యెడల
దయను నమ్మకమును కనుపరచుము; ఎట్లనగా   నన్ను ఐగుప్తులో పాతిపెట్టకుము.   30 నా పితరులతో కూడ నేను పండుకొనునట్లు
ఐగుప్తులోనుండి నన్ను తీసికొనిపోయి వారి సమాధిలో నన్ను పాతిపెట్టుమని అతనితో చెప్పెను31అందుకతడు - నేను నీ మాట చొప్పున
చేసెదననెను. మరియు అతడు- నాతో ప్రమాణము చేయుమన్నప్పుడు యోసేపు  అతనితో ప్రమాణము  చేసెను. అప్పుడు ఇశ్రాయేలు
తన మంచపు తలాపిమీద వంగి దేవునికి నమస్కారము చేసెను.

***Jacob's age. His desire to be buried in Canaan***. 47:27 And Israel dwelt in the land of Egypt, in the country of Goshen; and they had possessions therein, and grew, and multiplied exceedingly. 47:28 And Jacob lived in the land of Egypt seventeen years: so the whole age of Jacob was an hundred forty and seven years. 47:29 And the time drew nigh that Israel must die: and he called his son Joseph, and said unto him, If now I have found grace in thy sight, put, I pray thee, thy hand under my thigh, and deal kindly and truly with me; bury me not, I pray thee, in Egypt: 47:30 But I will lie with my fathers, and thou shalt carry me out of Egypt, and bury me in their buryingplace. And he said, I will do as thou hast said. 47:31 And he said, Swear unto me. And he sware unto him. And Israel bowed himself upon the bed's head.